# మల్లెపూలు

ఒకప్పుడు అది పల్లే అయినప్పటికీ రోడ్డు ప్రక్కనే వుండటం మూలాన బాగా పెరిగి టౌన్ అయి తాలూకాగా మారింది. అందుకే ప్రభుత్వ కార్యాలయాలు, కరెంట్ సబ్ స్టేషన్, పోలీసు స్టేషన్ వున్నాయి. ఓ ఏడాది క్రితం నుండి కెనాల్ పని జరుగుతుండటం వల్ల ఆ ప్రాంతమంతా ప్రాజెక్ట్ ఏరియాగా మారి దానికి సంబంధించిన అఫీసులు కూడా వెలిశాయి.

ఆ ఊరు చివరలో క్రొత్తగా కట్టిన ఓ డాబా దాని చుట్టూరా వున్న ప్రహారీ గోడ లోపల పూల మొక్కలు, ఆ యింటికి రోడ్డుకానుకొని ఓ గేటు, కాని ఆ యింటికొచ్చే చాలామంది వెనక వైపు వున్న పెరటి ద్వారం నుండే వస్తు పోతుంటారు.

ఆ రోజు ఉదయం పదకొండు గంటలకు, ఓ పదిమంది మహిళా మండలి సభ్యులు ముందు గేటు తెరుచుకొని లోపలికొచ్చారు. వాళ్ళ ముఖాలలో కోపం కొట్టొచ్చినట్లు కనపడుతోంది వాళ్ళ శ్వాసలో కసికనిపిస్తోంది, అందరూ వరండాలోకొచ్చి నిలుచొని అటుయిటు చూస్తున్నారు. అక్కడ గోడకు దేవునిబొమ్మగల ఒకేఒక క్యాలెండరు వేలాడుతోంది. వరండాలోని మేన్‌డోర్ ద్వారానికి ప్లాస్టిక్ పూసల పరదావేసి ఉంది. దానికి ఒకవైపు అందంగా అలంకరించిన డ్రాయింగ్‌రూమ్ ఉంది. మరొకవైపు వున్న గది తలుపు మూసిఉంది. అందులో నుండి చందనపు వాసనొస్తోంది.

''ఎవరుఇంట్లో'' ఓ మహిళ గొంతు.

''........''

''ఈ ఇంట్లో ఎవరూ లేరా'' కాస్తగట్టిగా అంది మరొకావిడ బుజానికి వున్నవ్యానిటి బ్యాగ్‌ను సవరించుకుంటూ

''పనిలో వుండొచ్చు'' అంది వ్యంగ్యంగా స్లీవ్‌లెస్ జాకెట్ విలాసవతి.

''పగలు కూడా అదేపనా'' ద్వందఅర్థం ధ్వనించేట్లుగా అంది.

తలుపు తెరుచుకొని పూసల పరదాను ప్రక్కకు నెట్టికొని వస్తూ ''నమస్కారమండి'' అంటూ చేతులు జోడించి, అందరి వైపూ చూస్తున్న అమెకు, ఎవరూ ప్రతి నమస్కారం చేయకుండానే చిత్రంగా చూస్తూ నిలుచున్నారు.

"రండి కూర్చోండి" అంటు అమె డ్రాయింగ్ రూమ్ వైపు నడుస్తున్నపుడు ముట్టుకుంటే మైల పడిపోతామన్నట్లుగా తోవనిచ్చారే తప్ప, ఆమెను ఎవరూ అనుసరించలేదు.

ఆమె తలంటుస్నానం చేసి వెంట్రుకలను చిందర వందరగా ముడివేసి, కనకాంబరాల మాలను చెక్కుకొంది. కంఠపు భాగాన చందనం రాసుకొని, నుదుట కుంకుమ దిద్దుకున్న ఆమె ముఖం సాయం సంధ్యలా వుంది. రాగిరంగు పట్టుచీర కట్టి అదేరంగు రవికతో బ్రాలేకుండా రొమ్ములను బిగించి కట్టింది. ప్రౌఢవయసులో అమె వెలుగుతున్న దీపంలా వుంది. ఆమెనే చూస్తున్న వాళ్ళ మనసులో ఎంతో అసూయ చోటు చేసుకొన్నట్టు, వాళ్ళ కళ్ళే చెబుతున్నాయి. ఎవరూ తననను సరించడం లేదని గమనించి మయూరి వెనక్కు మళ్ళి,

"మీరు ఎవరింటికో పోవాలనుకొని నా యింటికొచ్చి నట్లుంది. నా పేరు మయూరి" అంటూ అందరి వైపు నవ్వు ముఖంతో చూసింది.

"మాకు నీ పేరూ తెలుసూ, నీవుచేసేపనీ తెలుసూ" అంది వెటకారంగా మహిళామండలి అధ్యక్షురాలు. అదివిన్న మయూరి చిరునవ్వు నవ్వింది.

"ఈ రోజు నుంచి ఈ ఊళ్ళో నీ పేరు వినపడకూడదు. వెంటనే ఈ ఊరు వదలి వెళ్ళి పోవాలి." కార్యదర్శి గారి

వార్నింగ్.

ఈ అనుకోని సంఘటనకు మయూరి నివ్వెరపోయి నిలుచుంది.

"నీ వల్ల మామగవాళ్ళు యిండ్లకు కూడా సరిగా రావడం లేదు.''

ఈ సారి మయూరి పడి పడి నవ్వింది. అప్పుడామె ముఖంమీద తెల్లని మేఘాలు నడచినట్లనిపించింది.

"ఈ ఊళ్లో సినిమా టాకీసులు రెండు వున్నాయి. నాలుగు బారుషాపులూ ఉన్నాయి. తెల్లవార్లూ పేకాడుకోటానికి ఓక్లబ్ కూడా ఉంది. అక్కడికి వెళ్లరా?'' అంది ఓ మాదిరిగా అందరివైపు చూస్తూ.

''వాటిల్లోకి పోతే ఒక్క డబ్బు మాత్రమే పోతుంది.'' అంటున్నావిడ మీద చూపు నిలిపింది మయూరి.

వెనక పెరటి తలుపు తట్టిన శబ్దం

"అదిగో ఎవరో రానే వచ్చినట్లుంది."
అంటూ ఒకరి ముఖాలువొకరు చూసుకొన్నారు.

"రాని, లోనికి వచ్చాక ఇద్దర్ని పోలీసులకు పట్టిస్తే" ఒకావిడ సలహా.

మయూరి తేరుకొని "అదే పని నేను చేస్తే" అన్నప్పుడు

ఆమె ముక్కుపుటలు కదిలి కళ్ళల్లో నుండి రోషం తన్ను కొచ్చింది.

ఒక్కసారే పులిక్కి పడ్డారందరూ.

"నా యింటి వరండాలో మీరు, పెరట్లో పరాయి మగాడు, ఒక్కసారి ఆలోచించి బుద్ధిగా వెళ్ళిపోండి. మరెప్పుడైనాసరే యిలాంటి ప్రయత్నం చేయకండి. ఊ, వెళ్ళండి" అంటూ లోపలికెళ్లి తలుపులు వేసుకొంది

తెల్లముఖాలేసుకుని నిలుచున్నారే తప్ప ఎవరి నోట మాట రాలేదు.

పెరటి తలుపు తెరచి-మూసిన చప్పుడు.

మయూరి కాలి మెట్టెలకు ఉన్న వెండి గజ్జల శబ్దం పక్కగదిలోకొచ్చి ఆగిపోయింది.

"ఎంతసేపు బయట నిలుచోవాలి, ఎవరైనా చూస్తే" మగగొంతు.

"పూజలో ఉన్నానండి" అంటు ఆమెచేతులు అతని భుజాలపై వేసి తనపై వంచుకొని ముద్దుపెట్టుకున్నట్లుంది. మణికట్టునుండి మోచేతుల వైపుజారిన గాజుల చప్పుడు, ముద్దాడిన పెదాల చప్పుడూ ఒకటి తర్వాత వొకటి విన్పించాయి.

"అబ్బ అంతగట్టిగా కౌగలించుకుంటే ఎలా రొమ్ములు అణిగి వెన్నుకు అతుక్కు పోవూ'' అంటూ అతని కౌగిలిలో కరిగిపోతున్న శ్వాస చప్పుడు

''కావాలంటే పెదాలతో బుగ్గలను అదమాలిగాని, పళ్ళతో కొరకొద్దుబాబు నొప్పి పుడతది'' మత్తెక్కిన స్వరంతో "హు'' అన్నాడతడు.

ACC NO . 11823

''అంత తొందర, మీ ఆవిడ వూళ్ళో లేదా''

''అదో జడపదార్థం, వున్నా లేకున్నా రెండూ వొటే''

''చ్ఛ, చ్ఛ, చ్ఛ''

894.81331
JAN

"వొంటి మీదగుడ్డ లెందుకు తీసెయ్"

12200

"ఆపని మీరు చేస్తేనే అందం''

అలా ఎంత సేపు గడిచిందో ఎవరికి తెలియదు. మయూరి తలుపు తెరచుకొని బయట కొచ్చినా కాని అందరు ఈ లోకంలోకి రాలేదు.

"మీరింకా యిక్కడే వున్నారా, వెళ్ళిపోయారనుకున్నా." చెదిరిన ముంగురులను సవరించు కుంటూ అంది మయూరి.

"మేము వెళ్ళిపోయామనుకొనేనా పట్టపగలే యింత బరితెగింపు."

"మీరున్నా లేకున్నా నాపనే యిది"

"ఛీ,ఛీ తలచుకుంటే వొళ్ళు గగ్గురుపొడుస్తుంది"

"కాదు పులకరించాలి, స్త్రీ పురుషుల కలయిక ఓ అందమైన అనుభవం అని మీలో ఎందరికి తెలుసు?"

"అనుభవమా పాడా! పట్టపగలే గుడ్డలిప్పించుకోడం ఎంత పాపమో తెలుసా"

"పాపమా అదేమిటీ? స్త్రీ పురుషుల కలయిక పాపమైతే ఈసృష్టికే అర్థంలేదు. మీరెప్పుడూ మీ భర్తలకు ఇవ్వ వలసినంత శృంగారాన్నివ్వరు. కాబట్టే అదిదొరికే చోటికి పరిగెత్తు కొని పోతారు. వారు—మీరు ముద్దిచ్చుకోవడం అంటే సిగ్గు. కౌగిలించుకోవడం అంటే భయం. ఎదో పిల్లల్ని కనడం కోసం చీకట్లో కళ్ళుమూసు కుంటారే తప్ప వెలుగులో, వెన్నెల్లో భర్తలతో ఆడు కోరు. అందుకే మీభర్తలు మిమ్ముల నిష్టపడరు పసుపు రాసుకొని పట్టుచీరలు కట్టుకొని పేరంటానికెళతారే తప్ప పడక గదిలోకి మాత్రం పాతచీరలతోనే పోతారు. బొట్టు, కాటుక, నగలు అలంకరించుకొని గుడికి పోతారే తప్ప ఇంట్లో బోసిగానే ఉంటారు.

మల్లెపూలు కొనుక్కొని ఏ మ్యాటినీకో పోయేటప్పుడు తల్లో పెట్టుకుంటారు తప్ప, రాత్రి వాటిని పెట్టుకొని పక్కమీదకు పోరు. మల్లెపూలు పెట్టుకుని మగవాడి కౌగిలిలో వొదిగి పోతే అవి వాళ్ళను ఎంత మత్తెక్కించి, ఆడవాళ్ళను అతుక్కుపోయే ట్లుగా చేస్తాయో మీలో ఎంతమందికి తెలుసు? ఏది ఏమైనా మిమ్మలను చూస్తుంటే నాకే జాలేస్తుంది. రాజకీయాల్లో, ఉద్యోగాల్లో సమాన హోదా కావాలనికోరే మీరు సరసంలో, సంసారంలో కూడా సమాన హోదా కావాలని ఎప్పుడైనా కోరారా, చాకిరీ చేయడమే కాదు సంసారాన్ని స్వర్గంగా మార్చుకోడం తెలుసుకోండి. మీ అందరికీ ఓ నమస్కారం ఇక వెళ్ళచ్చు'' అంటూ లోపలికెళ్ళింది మయూరి.

కొంగులతో ముఖాలద్దుకుంటూ అందరూ మౌనంగా అక్కడినుంచి వెళ్ళిపోయారు.

ఆ రోజు సాయంత్రం మయూరి ఏదో నవల చదువుతూ వరండా మెట్లమీద కూర్చుంది. అప్పుడే బజారునుండి వచ్చిన పనిమనిషి "అమ్మగారూ ఈ రోజు బజారులో మల్లెపూలు దొరక లేదు. అప్పుడే అన్నీ అయిపోయినాయట" అంటూ లోపలికి నడిచింది.

చదువుతున్న పుస్తకాన్ని మూసి, అప్పుడే పొడుచు కొస్తున్న నెలవంకను చూస్తూ తనలో తాను నవ్వుకొంది మయూరి.

○